క్లుప్తంగా

రైతులకు రుణాలు పంపిణీ



రుణాలు అందిస్తున్న సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మేనేజర్ దివ్య

ఎర్రుపాలెం: మండలంలోని రాజుపాలెం సొసైటీకి చెందిన 59మంది రైతులకు రూ. 67.52 లక్షల రుణాలను సోమవారం మండలకేంద్రంలోని డీసీసీబీ కార్యాలయంలో ఆ సంఘం చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, బ్యాంక్ మేనేజర్ దివ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఈఓ బొగ్గుల శివారెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పద్మ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజక్షన్లు వితరణ

వేంసూరు: మండలంలోని లింగపాలెం గ్రామానికి చెందిన యర్రా రమేష్ ధాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం ప్రభుత్వాస్పత్రిలో వైద్యాధికారిణి ఇందుప్రియకు వైరల్ జ్వరాలను అరికట్టే ఔషధాలలో ప్రధానమైన ఇంజక్షన్ అయిన యాంటీబయోటిక్ మోనోసెఫ్ 1000 ఎంజీ ఇంజక్షన్లు 100 డోసులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు ప్రజలు వైరల్, డెంగీ, టైఫాయిడ్, మలేరియా లాంటి విషజ్వరాల భారిన పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఇందుప్రియ, హెల్త్ సూపర్‌వైజర్ సీహెచ్ వెంకటనారాయణ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న దృశ్యం

వైరా: వైరా డాక్టర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. లయన్స్ ఐకేర్ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అధ్యక్షతన శారద నర్సింగ్ హోమ్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈసందర్భంగా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దారెల్లి కోటయ్య, కార్యదర్శిగా భార్గవ్, కోశాధికారిగా నీలా సతీష్‌కుమార్‌తో పాటు ఇతర కార్యకర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు నూతన కార్యవర్గ బాధ్యులను పలువురు సన్మానించారు. ఈసమావేశంలో వైద్యులు తుమ్మ శ్రీనివాసరెడ్డి, పెంట్యాల భాస్కర్‌రావు, మోహన్‌రావు, ఉండ్రూ శ్యాం బాబు, పెరుమాళ్ల కృష్ణామూర్తి, ఆశాజ్యోతి, హరిత, అరుణలక్ష్మి, రాజేశ్వరి, రవిచంద్ర, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌పీసీపీ వైస్ చైర్మన్‌గా రాధాకృష్ణ

కల్లూరు: తెలంగాణ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ వైస్ ప్రెసిడెంట్‌గా కావేటి రాధాకృష్ణ నియమితులయ్యారు. హెచ్‌ఆర్‌పీసీపీ చైర్ పర్సన్ జ్ఞానసుందరి సోమవారం రాధాకృష్ణ గృహానికి వచ్చి నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో జరిగే పలు అన్యాయాలపై పోరాటం చేయడం, స్త్రీల సంరక్షణ కోసం పాటుపడతానన్నారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ సెక్రటరి కాకసుల పద్మ, ఏపీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామాల కిరణ్ పాల్గొన్నారు.

ఏఓగా విజయభాస్కర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ



విజయభాస్కర్‌రెడ్డి

బోనకల్: మండల వ్యవసాయాధికారిగా కొండూరి విజయభాస్కర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎర్రుపాలెం మండల ఏఓగా పనిచేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి బదిలీపై బోనకల్ మండలానికి వచ్చారు.

ఇసుక టిప్పర్లు పట్టివేత



పట్టుబడ్డ ఇసుక టిప్పర్లు

కొణిజర్ల: అనుమతి లేకుండా ఏపీ నుంచి తరలిస్తున్న ఇసుక టిప్పర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని కొణిజర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్సై సూరజ్ తెలిపిన వివరాల ప్రకారం .. ఆంధ్రప్రదేశ్ ఎన్‌టీఆర్ కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలుకు చెందిన రెండు టిప్పర్లతో నందిగామ సమీపంలోని ఇసుక ర్యాంపుల నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా బోనకల్ మీదుగా కొణిజర్ల మండలానికి తరలిస్తుండగా అమ్మపాలెం సమీపంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ విషయమై డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా.. పెనుగంచిప్రోలుకు చెందిన వ్యక్తి తనికెళ్లకు చెందిన ఓ వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇసుక టిప్పర్లను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా రాఖీ వేడుకలు

అనురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. తమ తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు దూర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున గ్రామాలకు తరలి వచ్చారు. సోదరులకు రఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో విక్రయకేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: పల్లిపాడులో రాఖీలు, మిఠాయిలు కొనుగోలు చేస్తున్న మహిళలు



సత్తుపల్లిరూరల్: బెటాలియన్ కమాండెంట్ చటర్జీకి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారిలు



వైరారూరల్: తాటిపూడిలో..



కల్లూరురూరల్: విశ్వనాథపురం అంగన్‌వాడీ కేంద్రంలో..



ముదిగొండ: మాధాపురంలో...



సత్తుపల్లిటౌన్: చిన్నారులకు రాఖీ కడుతున్న అక్క



కొణిజర్ల బీసీ గురుకులంలో..



ఏన్కూరులో..



కొణిజర్ల: తనికెళ్లలో..



తల్లాడ: మల్సూర్‌తండాలో..



చింతకాని: లచ్చగూడెంలో..

ఘనంగా ఫొటోగ్రఫీ డే వేడుకలు



వైరా: లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఫొటో గ్రాఫర్లు



కల్లూరులో..

వైరా: వైరా నియోజకవర్గ కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్లు తెల్లపుట్ట వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, బాణాల జనార్థన్, తెల్లపుట్ట నాగేశ్వరరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, ఎక్కిరాల శ్రీనివాసరావు, కృష్ణ తదితరులున్నారు.

సత్తుపల్లిరూరల్: ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని స్థానిక హరివిల్లు ల్యాబ్‌లో ఫొటో గ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్.. డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరణ చేసి కేక్ చేశారు. అనంతరం ఫొటో గ్రాఫర్లు డాక్టర్ దయానంద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్లు సత్యనారాయణ, కల్కి వెంకటేశ్వరరావు, హరేంద్రనాద్, కోటేశ్వరరావు, అధ్యక్షులు సుబ్బారావు, మారేష్, సోని ఫోటో స్టూడియో భాష, మిక్సింగ్ రామకృష్ణ, పరిమి వెంకటేశ్వరరావు, సుమాంజలి రాము, మరికొంత మంది ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

కల్లూరు: ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరులోని విజయ ఫొటో స్టూడియోలో సోమవారం లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఫొటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రోజ్‌వేణు, కోశాధికారి డేవిడ్, హబీబ్, వెంకటేశ్వరరావు, విజయ, వెంకట్, గురవయ్య, సలీమ్, ఇక్బాల్, రాంబాబు, వంశీ, అశోక్, రామ్‌కీ, వెంకట్, బాబూరావు, నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వీఆర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మట్టా దయానంద్

సత్తుపల్లి: ఎల్‌వీఆర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సోమవారం డాక్టర్ లక్ష్మణ్‌సాయి వనమాతో కలిసి డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, చల్లగుళ్ల నర్సింహారావు, వందనపు సత్యనారాయణ, ఇమ్మినేని ప్రసాద్, పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

వైరా: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిస్తూ.. కేంద్ర, రాష్ట్ర మాల వర్గీకరణ వ్యతిరేక కమిటీ పిలుపు మేరకు ఈ నెల 21న నిర్వహించే భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని అప్పం సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం వైరాలో నిర్వహించిన సమావేశం ఆయన మాట్లాడుతూ.. పల్లెలు, పట్టణ కేంద్రాల ప్రజలు స్వచ్ఛందంగా భారత్‌బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం..

కారేపల్లి: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వటం రాజ్యాంగ వ్యతిరేకమని.. మాలమహానాడు మండల అధ్యక్షుడు సోమందుల రాములు అన్నారు. సోమవారం కారేపల్లిలో మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఈ నెల 21న దేశవ్యాప్త భారత్ బంద్‌కు ప్రజలంతా సహకరించాలన్నారు. నాయకులు వెంకన్న, నాగరాజు, పీరయ్య, శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న వెంకటేశ్వర్లు

చింతకాని: మండల కేంద్రంలో లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న చింతకాని గ్రామానికి చెందిన దొప్ప నాగేశ్వరరావు, పుట్టా వెంకటరమణ, మేకనబోయిన సుగుణ, గొర్రెముచ్చు జయరాణి లకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ. 1.75 లక్షల విలువ గల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ మజీద్, బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం, మల్లవరం, నూతనకల్ గ్రామాల్లో సోమవారం తల్లాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రత్న మనోహర్ మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. జర్వం, నొప్పులతో ఇబ్బందులు పడితే వైద్యశాలను సంప్రదించాలని కోరారు. రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు విజయచందర్, డాక్టర్ గోపి, శ్రీకాంత్, హెల్త్ సూపర్‌వైజర్లు పెద్ద పుల్లయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

డీసీసీబీ డైరెక్టర్ కృష్ణయ్యకు పరామర్శ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి సొసైటీ అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అద్దంకి అనీల్, అమరవరపు కృష్ణారావు, మిద్దే శ్రీను ఉన్నారు.

తల్లాడలో భారీవర్షం



గ్రంథాలయం ఎదుట నిలిచిన వరదనీరు

తల్లాడ: తల్లాడలో సోమవారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం సమయంలో గంట పాటు భారీ వర్షం పడింది. దీంతో తల్లాడ వీధులన్నీ జలమయమయ్యాయి. స్థానిక హైస్కూల్, గ్రంథాలయం, బస్టాండ్ సమీపంలో వరద నీరు నిలిచిపోయింది.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



వైరా: తహసీల్ ఎదుట నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

మధిర: రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పాపినేని రామనర్సయ్య, మందా సైదులు కోరారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన రైతు సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ అమలు చేయాలని, రూ.2 లక్షలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. చనిపోయిన రైతుల రుణాలను రద్దు చేయాలని, సాంకేతిక లోపాల కారణంగా ఆగిపోయిన రుణాలను గుర్తించి వాటిని కూడా మాఫీ చేయాలని తెలిపారు.

తహసీల్దార్లకు వినతి..

వైరా/బోనకల్: షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట నిరసన తెలిపి వినతిపత్రం అందించారు. అదే విధంగా బోనకల్ మండలంలోని రైతువేదికలో నిర్వహించిన ప్రజావాణిలో సీపీఎం మండల కార్యదర్శి నాగేశ్వరరావు.. తహసీల్దార్ చందర్, ఎంపీడీఓ రాజు, ఏఓ విజయ్‌భాస్కర్‌రెడ్డి లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బొంతు రాంబాబు, కృష్ణార్జున్‌రావు, సీతారాములు, నాగేశ్వరరావు, రవి, వేణు, విశ్వేశ్వరరావు, సురేష్, భద్రయ్య, ప్రసాద్, సీపీఎం నాయకులు పంతు, రంగా, నాగేశ్వరరావు, గురవయ్య, శ్రీను, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ



కొణిజర్లలో తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్‌కు సమస్య వివరిస్తున్న బాధితులు

కొణిజర్ల: మండలంలో సోమవారం తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అయితే సోమవారం రాఖీ పండుగ కావడంతో ప్రజావాణికి పెద్దగా స్పందన లభించలేదు. కేవలం కొణిజర్ల నుంచి ఒకరు. చిన్న మునగాల నుంచి మరొకరు భూసమస్యలు పరిష్కరించమని దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీఓ రాజేశ్వరి, ఎంఈఓ శ్యాంసన్, ఏఓ సురేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్లూరులో తొమ్మిది..



కల్లూరులో..

కల్లూరురూరల్: కల్లూరు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 9 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన మూడు దరఖాస్తులు, వ్యవసాయశాఖకు సంబంధించి ఒక దరఖాస్తు, రుణమాఫీకి సంబంధించి ఐదు దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

తల్లాడ తహసీల్‌లో..



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

తల్లాడ: తల్లాడ తహసీల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మల్లవరం గ్రామానికి చెందిన దాసరి నరసయ్య తన పొలం అమ్ముకోగా.. కొన్న దానికంటే ఎక్కువగా దుగ్గిదేవర అప్పారావు ఎక్కించుకున్నాడని ఫిర్యాదు చేశాడు. అనంతరం ప్రతీగ్రామంలో వైద్యశిబిరాలు నిర్వహించాలని బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు విన్నవిస్తామని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమర్, ఏఓ ఎండి.తాజుద్దీన్, బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటరామారావు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఏడు దరఖాస్తులు..

ముదిగొండ: ముదిగొండ మండలపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించగా.. రెవెన్యూ సమస్యలకు సంబందించి ఐదు, పింఛన్ కోసం ఒకటి, వ్యవసాయశాఖకు సంభందించి ఒక దరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఏ) గ్రామంలో బీటీ రహదారి నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మంజూరు చేసిన రూ.4.20 కోట్ల నిధులతో గోవిందాపురం (ఏ) గ్రామం నుంచి తాళ్లచెరువు మీదుగా మోటమర్రి గ్రామం వరకు బీటీ రహదారిని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పాపారావు, నాగేశ్వరరావు, చుక్కరావు, రాయప్ప, డీఈ నర్సింహారావు పాల్గొన్నారు.

ఆర్టీసీకి రాఖీ రద్దీ..



సత్తుపల్లి బస్టాండ్‌లో కిక్కిరిసిన ప్రయాణీకులు

సత్తుపల్లిటౌన్: రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ బస్సులకు రద్దీ పెరిగింది. ప్రయాణీకులు రాకపోకలతో బస్సులు కిక్కిరిసిపోయాయి. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటంతో గతంలో కొరియర్, పోస్టుల ద్వారా పంపించే వారు సైతం స్వయంగా బస్సు ప్రయాణం చేసి సోదరులకు రాఖీ కట్టేందుకు ఆసక్తి చూపించారు. దీంతో ఖమ్మం, అశ్వారావుపేట రూట్లలో ఉదయం నుంచి రాత్రి వరకు బస్సులన్నీ ప్రయాణీకులతో రద్దీగా మారాయి. బస్సుల్లోకి ఎక్కాలంటే కాలుపెట్టే సందులేకుండా పోయిందని ప్రయాణీకులు వాపోయారు.

ప్రత్యేక కార్యాచరణతో..

రద్దీని ముందుగానే గ్రహించిన ఆర్టీసీ అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. పాఠశాలలకు సెలవు ఇవ్వటంతో స్కూల్ బస్సులు తిరిగే రూట్లలోని బస్సులను రద్దు చేసి ఆ సర్వీస్‌లను ఖమ్మం, అశ్వారావుపేట రూట్లకు కేటాయించి నడిపారు. సూపర్‌వైజర్లు, కార్యాలయం ఉద్యోగులు, వీబీఓల తో పాటు ఆర్టీసీ డీఎం, అసిస్టెంట్ మేనేజర్‌లు ట్రాఫిక్ నియంత్రణలోనే నిమగ్నమయ్యారు. అద్దె బస్సులకు కూడా అదనపు కిలోమీటర్లు నడిపేందుకు అనుమతి తీసుకొని ట్రిప్పులు పెంచారు. భోజన విరామ సమయం వల్ల ప్రయాణీకులు ఇబ్బందులు పడతారని గ్రహించిన ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్ అదేశాల మేరకు బస్ డిపోలలోనే డ్రైవర్లు, కండక్టర్లు, ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందికి ప్రత్యేకంగా భోజన సదుపాయం కల్పించారు. బస్టాండ్‌లతో పాటు రద్దీ పాయింట్లలో 12 మంది వరకు షిఫ్టల వారీగా ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఖమ్మంకు రెగ్యులర్ బస్సులు కాకుండా అదనంగా 20 ట్రిప్పులు, అశ్వారావుపేటకు రెగ్యులర్ సర్వీస్‌లతో పాటు అదనంగా 14 ట్రిప్పులు నడిపారు. సత్తుపల్లి నుంచి హైద్రాబాద్‌కు సోమవారం రాత్రి అన్ని బస్సుల రిజర్వేషన్ ఫుల్ కావటంతో అదనంగా 9 బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. పోలీస్ సిబ్బంది సహకారంతో బస్టాండ్‌లో రద్దీని క్రమ బద్ధీకరించినట్లు తెలిపారు.